

జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్



అర్వపల్లి గ్రామ సభలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



కోదాడ టౌన్ : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి



చివ్వెంల : దురాజ్‌పల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

# కేసుల రాజీతో ప్రశాంత జీవనం

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 30 : లోక్ అదాలత్‌లో రాజీ పడి కేసులను పరిష్కరించుకుని ప్రశాంత జీవితం గడుపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ కక్షిదారులకు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి మాట్లాడారు. కేసులతో జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. రాజీ మార్గం ఎంతో ఉత్తమని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రశంసించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.అమరావతి, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి.అశోక్, పి.నర్సయ్య, శశిధర్ పాల్గొన్నారు.

### లోక్ అదాలత్‌లో ఒక్కటైన జంట

విడిపోయిన జంట లోక్ అదాలత్‌లో ఒకటైన ఘటన సూర్యాపేట జిల్లా కోర్టులో జరిగింది. మిర్యాలగూడేనికి చెందిన గుండు నాగరాజు, గుండు నిషా మనస్పర్థలతో విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు. కులంలో పెట్టినా, పెద్ద మనుషుల్లో పెట్టినా సయోధ్య కుదరని ఈ జంట లోక్ అదాలత్‌లో ఒక్కటయ్యారు.

### కోదాడలో 4,200 కేసులు పరిష్కారం

కోదాడ టౌన్ : కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతో పాటు రాజీపడిన అన్ని కేసులు పీడీఎం కోర్టు నందు 2,016, ఏడీఎం కోర్టు నందు 2,184 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించినట్లు తెలిపారు. రూ.2,89,930 ఫైన్‌ల ద్వారా వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జునరావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, డీఎస్పీ ప్రకాశ్, న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### హుజూర్‌నగర్‌లో 4,186 కేసుల పరిష్కారం

హుజూర్‌నగర్ : కేసుల రాజీతో ఇరు వర్గాలు ప్రశాంతమైన జీవనం గడుపొచ్చని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ తెలిపారు. హుజూర్‌నగర్ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ 4,179, సివిల్ 07 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. బ్యాంక్ బకాయిలు రూ.8 వేలు, జరిమానా పైకం రూ.15,41,700 ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. లోక్ అదాలత్‌ను జిల్లా ప్రధాన నాయ్యమూర్తి రాజగోపాల్ పరిశీలించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాములు రాంరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు బాలకృష్ణ, షేక్ సైదా, హుస్సేన్, రాఘవరావు, సురేశ్, యాదగిరి, నరసింహారావు, హుజూర్‌నగర్, కోదాడ రూరల్ సీఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, లతీఫ్, అంజయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి, డిసెంబర్ 30 : ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం అర్వపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజా సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం అనారోగ్యానికి గురైన సుతారపు కిష్టయ్యను ఎమ్మెల్యే పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీడీ కిరణ్‌కుమార్, డీఏఓ రామారావునాయక్, ఎంపీపీ మన్నె రేణుక, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ఉమేశ్‌చారి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల నమోదుకు అధికారులు సహకరించాలి

చివ్వెంల/కోదాడ టౌన్ : : అభయహస్తం దరఖాస్తుల నమోదు సందర్భంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు సహకరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి దురాజ్‌పల్లిలో ప్రజా పాలన గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా క్యూ లో ఉన్న వెంకటమ్మ అనే మహిళకు చెందిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని అక్కడే ఉన్న సాధారణ కౌంటర్‌లో రేషన్ కార్డు కోసం కాగితంపై రాసి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అలాగే కోదాడ పట్టణంలోని 17వ వార్డులో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ స్థానికులకు అభయ హస్తం గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, విద్యుత్ శాఖ ఏఈ మల్లెల శ్రీనివాస్‌రావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పెన్‌పహాడ్ : అభయహస్తం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ చేసి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. అలాగే దరఖాస్తుల అందుబాటుపై అధికారులను ఆరా తీశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఎంపీటీసీ కొండేటి పవన్, జడ్పీ సీఈఓ సురేశ్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, రమేశ్, తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ కృష్ణసందీప్, ఏపీఓ రవి, ఎంపీటీసీ పవన్, సర్పంచులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : ప్రజా పాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. మండలంలోని బాలెంల, సోలిపేట గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచులు రామసాని రమేశ్‌నాయుడు, బీరవోలు శోభారాణి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డు సభల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘూరెడ్డి పరిశీలించారు. పాటిమట్లలో అధికారులు 400 దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, తాసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్ : మండల కేంద్రంతో పాటు తుమ్మల పెన్‌పహాడ్, కందగట్ల గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలను తాసీల్దార్ సీహెచ్.కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు నాగేంద్రశర్మ, వెంకట్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, డీటీ పుష్ప, ఏఓ దివ్య, ఏఈ గౌతం, సర్పంచులు గంపల దావీద్, తంగెళ్ల వీరారెడ్డి, ఎంపీటీసీలు మిర్యాల వెంకట్‌రెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ ఇందిర అన్నారు. మండలంలోని వెంకేపల్లి, చిల్పకుంట్ల, పెదనేమిల, కొత్తతండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడారు.

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, చిర్రగూడూరు, చౌళ్లరామారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ చంద్రమౌళి, తాసీల్దార్ శేషగిరిరావు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్/హుజూర్‌నగర్ రూరల్/మేళ్లచెర్వు : హుజూర్‌నగర్ పట్టణంలోని 19వ వార్డులో అలాగే మండలంలోని వేపలసింగారం, మేళ్లచెర్వు మండల కేంద్రంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమాల్లో హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు, జడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ప్రత్యేక అధికారులు శ్రీధర్, వెంకయ్య, వేపలసింగారం సర్పంచ్ శిరిశారెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని పెదవీడు, వర్ధాపురం, మంచ్యాతండా, మఠంపల్లి మండల కేంద్రంలో దరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ముడావత్ పార్వతి, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ స్వామి, వ్యవసాయ శాఖ జేడీ సంధ్యారాణి, తాసీల్దార్ మంగా రాథోడ్, ఎంపీడీఓ జానకిరాములు పాల్గొన్నారు.

మోతె : మండలంలోని నేరెడవాయి, తుమ్మగూడెం, గోల్‌తండా, బుర్కచర్ల గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తిరుపతయ్య, తాసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ హరిసింగ్, డీటీ సూరయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల స్వీరణలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తాసీల్దార్ సరిత సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బండ్ల ప్రశాంతి, జడ్పీటీసీ బొలిశెట్టి శిరీశా, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని సోమారం, దాచారం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మతో కలిసి జడ్పీటీసీ రాపోలు నర్సయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, ఏఈ శ్రీనివాస్,సబ్ ఇంజినీర్ గురవయ్య, సర్పంచులు వాడపల్లి రమణానగేశ్, రెడపంగ సుశీల, ఎంపీటీసీ మధురవాణి, ఏఎస్ఐ సైదులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం, కాచవారిగూడెం, గానుగబండ, అప్పన్నపేట గ్రామాల్లో తాసీల్దార్ బి.కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ కె.వనజ గ్రామ సభలను ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు దోసపాటి స్వరూప, పంగ వీరాస్వామి, చంద్రారెడ్డి, ఎంపీటీసీలు బాల్దూరి సందీప్, ఇసాక్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

### మూడో రోజు 56,874 దరఖాస్తులు

సూర్యాపేట : ప్రజా పాలన సభలకు మూడో రోజు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 56,874 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. 83 గ్రామ పంచాయతీల్లో 45,744 దరఖాస్తులు రాగా 31 మున్సిపల్ వార్డులో 11,130 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. ఆది, సోమవారం రెండు రోజులు సెలవు దినాలు ఉండడంతో ఈ రెండు రోజులు గ్రామ సభలు లేవని తెలిపారు. మంగళవారం యధావిధిగా గ్రామ సభలు ఉంటాయన్నారు. గడిచిన మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 1,00,792 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

### ప్రజా పాలన సభలను సద్వినియోగం చేసుకోవాలి

• ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి

కోదాడ టౌన్ : ప్రజా పాలన సభలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, మున్సిపల్ అధికారి దాదావళి పాల్గొన్నారు.

## కోదాడ వంద పడకల వైద్యశాలను త్వరగా పూర్తి చేయాలి

• ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి

కోదాడటౌన్, డిసెంబర్ 30 : కోదాడ వంద పడకల ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 100 పడకల వైద్యశాలకు అవసరమైన అన్ని వసతులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ దశరథ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అటెండెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పక్కాగా అమలు కావాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, డిసెంబర్ 30 : జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఉద్యోగుల అటెండెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పక్కాగా అమలు కావాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, పర్యవేక్షకులు, ఏఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది ఆకస్మిక, ఐచ్చిక సెలవులు, ప్రభుత్వ సెలవులు సిస్టమ్‌లో నమోదు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. మొదటి దఫా ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపాలిటీల్లో ఈ విధానాన్ని సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలన్నారు. ఈ విధానంతో సెలువు విధానంతో పాటు లోకేషన్ వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీఓ రవికుమార్, డీఈఓ అశోక్ పాల్గొన్నారు.

### సీఎంఆర్ అందించని మిల్లర్లపై పీడీ యాక్ట్

సీఎంఆర్ బియ్యం సకాలంలో అందించని రైస్ మిల్లులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ ఓస్.వెంకట్రావ్ హెచ్చరించారు. శనివారం రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో రైస్ మిల్లులకు రోజువారి లక్ష్యం నిర్ధేశించినట్లు చెప్పారు. నిర్ణీత గడువులోగా బియ్యం దిగుమతి చేయని రైస్ మిల్లులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో డీఎం సివిల్ సప్లయ్ రాంపతినాయక్, డీఎస్ఓ మోహన్‌బాబు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★ 800 Sq.Yds (120x60) East Facing 30 Feet Road, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు అమ్మకమునకు కలదు. ఫోన్ : 6303025110, 9888808442
NT-310845

**FLAT FOR SALE**
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

**OWN BUSINESS OFFER**
★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

## బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న చైతన్య

పెన్‌పహాడ్, డిసెంబర్ 30 : మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటీ పడావోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ.. విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సోషల్ మీడియా వినియోగించుకుని మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలపై అవగహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే సేఫ్ అండ్ అన్‌సేఫ్ టచ్, రుతుక్రమం, పరిశుభ్రత, లింగ సమానత్వం, స్కూల్ డ్రాపౌట్, పోలీస్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఓ ఆసియాజబీన్, జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్, జూలూరి రేవతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డును కమ్మేసిన కంప

• మేళ్లచెర్వు- ఎర్రగట్టుతండా దారిలో పెరిగిన చెట్లు



వాహనాలు కనిపించకుండా పెరిగిన కంప

మేళ్లచెర్వు, డిసెంబర్ 30 : మేళ్లచెర్వు నుంచి ఎర్రగట్టుతండా దారిలో ఎన్ఎస్పీ వంతెన పక్కన కొన్నేండ్ల క్రితం బీటీ రోడ్డు వేశారు. ప్రస్తుతం ఆ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దగ్గరకు వచ్చేంత వరకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కంప చెట్లు తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## వేణుగోపాలుడికి వెండి మురళి



స్వామి వారికి వెండి వస్తువులను అందజేస్తున్న దాతలు

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 30 : మండలంలోని బూరుగడ్డలో గల ఆది వరాహలక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామికి హుజూర్‌నగర్‌కు చెందిన తెల్లబోయిన పుల్లయ్య, హేమలత దంపతులు వెండి పిల్లనగ్రోవి, పించం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీశ్‌కుమారాచార్యులు, మనోహారాచార్యులు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మకర్తలు కుసేల్, కిట్టయ్య, ఆలయ సిబ్బంది గోవిందురెడ్డి, కిరణ్‌గౌడ్, రమేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

## నారాయణపురం రోడ్డుకు మరమ్మతులు చేయాలి

నడిగూడెం, డిసెంబర్ 30 : మండలంలోని నారాయణపురం గల బీటీ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్వానంగా ఉన్న రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీఓ ఇమామ్‌కు వినతిపత్రం అందించారు. పాల్గొన్నారు.

## 'గుండెబోయినగూడేనికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి'

పాలకవీడు, డిసెంబర్ 30 : మిర్యాలగూడ నుంచి గుండెబోయినగూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాశ్ తాసీల్దార్ శ్రీదేవికి శనివారం బొత్తలపాలెంలో వినతి పత్రం అందజేశారు. 15 ఏండ్లుగా మిర్యాలగూడ డిపో నుంచి పాలకవీడు-బొత్తలపాలెం మీదుగా గుండెబోయిన గూడెం గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేదని కానీ ఇటీవల బస్సును నిలిపివేసినట్లు తెలిపారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే బస్సును పునరుద్ధరించాలని కోరారు. అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి జాన్‌పహాడ్ వరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బొత్తలపాలెం గ్రామ సర్పంచ్ బోగాల వీరారెడ్డి, సైదయ్య, భానుమతి, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ కోదాడ పట్టణ కమిటీ

కోదాడటౌన్, డిసెంబర్ 30 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కోదాడ పట్టణ కమిటీని శనివారం పట్టణంలోని గాంధీనగర్‌లో గల కమ్యూనిటీ భవనంలో ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, కోదాడ నియోజక వర్గ ఇన్‌చార్జి చింతా బాబు ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సోమపంగు రవికుమార్, ఉపాధ్యక్షుడిగా కలకొండ శ్రీను, కుడుముల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి రామకృష్ణ ఎన్నికయ్యారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ పాలకవీడు మండల బాధ్యుడిగా జీవరత్నం

పాలకవీడు, డిసెంబర్ 30 : ఎమ్మార్పీఎస్ తెలంగాణ మండల బాధ్యుడిగా పాలకవీడుకు చెందిన అమరారపు జీవరత్నం నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సంఘం నియోజక వర్గ ఇన్‌చార్జి పల్లెటి లక్ష్మణ్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు జానయ్య, విజయ్, లక్ష్మణ్, ఉపేందర్ పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండల ఇన్‌చార్జిగా బాబు

నేరేడుచర్ల, డిసెంబర్ 30 : ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన చిలక బాబు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెటి లక్ష్మణ్, నియోజక వర్గ ఇన్‌చార్జి పెదపంగు కాటయ్య నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జానయ్య శ్రీకాంత్, లక్ష్మణ్, నగేశ్, శ్యామ్, రాజేశ్, ఉపేందర్ రావు, నాగయ్య, రమేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భిక్షపతిగౌడ్

బొడ్రాయిబజార్, డిసెంబర్ 30 : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఖమ్మంపాటి భిక్షపతిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్లపై న్యూసెన్స్ వద్దు

• ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 30 : ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బ తినకుండా, మహిళలను కించపరుచకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో ఆయన సూచించారు. 31న రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మద్యం దుకాణాల యజమనులు సమయపాలన పాటించాలన్నారు. ఆర్కెస్ట్రా, డిజేలు, మైకులు ఉపయోగించడం, బాణాసంచా పేల్చడం నిషేదమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31న దుకాణ యజమనులు, ఫుడ్, డ్రింక్స్‌కు వినియోగదారుల నుంచి అధికంగా వసూళూ చేయకూడదని సూచిస్తూ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 30 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నెం-2 పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ అందించిన స్టడీ మెటీరియల్‌ను శనివారం తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అందజేశారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొలిక పంగు వాసు, మహేశ్, రామకృష్ణ, విప్లవకుమార్ పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలి'

తిరుమలగిరి, డిసెంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య, జిల్లా కార్యదర్శి సున్నపోతు సోమయ్య శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల పాత బకాయిలను ప్రభుత్వమే చెల్లించి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే స్కావెంజర్లను నియమించాలని పేర్కొన్నారు.

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

ఆత్మకూర్ ఎస్, డిసెంబర్ 30 : తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డ ఘటన మండలంలోని నెమ్మికల్ గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జేరిపోతుల శ్రీను తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారడంతో ఒక్కసారిగా కిందపడ్డాడు. దాంతో తలకు, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సకోసం 108 వాహనంలో సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు.

## విభలాపురం మాజీ సర్పంచ్ లచ్చమ్మ మృతి

మోతె, డిసెంబర్ 30 : సీపీఎం సీనియర్ నాయకురాలు, విభలాపురం గ్రామ మాజీ సర్పంచ్ కంకణాల లక్ష్మమ్మ (95) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.